# భారతదేశ ఆర్థికాభివృద్ధి

## అభివృద్ధి ప్రణాళికలు – స్వతంత్ర భారతదేశం

**1.** స్వాతంత్ర్యానికి పూర్వం 1934 లో 'Planned Economy of India' అనే గ్రంథం ద్వారా ఆర్థిక ప్రణాళికా విధానానికి బీజం వేసింది ఎవరు?

1) ప్రొఫెసర్ వి.కె.ఆర్.వి. రావు
2) ప్రొఫెసర్ పి.సి. మహలనోబిస్
3) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
4) జవహర్‌లాల్ నెహ్రూ

**2.** భారతదేశానికి ప్రణాళికా సంఘం అవసరమని తెలిపిన మొదటి జాతీయ నాయకుడు ఎవరు?

1) జవహర్‌లాల్ నెహ్రూ
2) సుభాష్ చంద్రబోస్
3) మహాత్మా గాంధీ
4) మోతీలాల్ నెహ్రూ

**3.** 1938 అక్టోబరులో జాతీయ ప్రణాళికా కమిటీని (NPC) ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు?

1) సుభాష్ చంద్రబోస్
2) జవహర్‌లాల్ నెహ్రూ
3) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
4) సర్దార్ వల్లభాయ్ పటేల్

**4.** 1944 లో ఏర్పాటు చేసిన Planning and Development Department ను సమన్వయం చేయడానికి ఎవరిని నియమించారు?

1) రామస్వామి మొదలియార్
2) అర్దేషిర్ దలాల్
3) ఎం.ఎన్.రాయ్
4) శ్రీమన్నారాయణ అగర్వాల్

**5.** జాతీయ ప్రణాళికా కమిటీని సమీక్షించడానికి Advisory Planning Board ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1943
2) 1944
3) 1945
4) 1946

**6.** 1944 లో ప్రచురితమైన A Plan of Economic Development for India ప్రణాళిక ఏ పేరుతో ప్రసిద్ధి చెందింది?

1) ప్రజా ప్రణాళిక
2) బొంబాయి ప్రణాళిక
3) సర్వోదయ ప్రణాళిక
4) గాంధీ ప్రణాళిక

**7.** కిందివారిలో బొంబాయి ప్రణాళిక రూపకల్పనలో భాగస్వామి కాని పారిశ్రామికవేత్త ఎవరు?

1) జె.ఆర్.డి. టాటా
2) జి.డి. బిర్లా
3) జాన్ మతాయ్
4) లాలా శ్రీకృష్ణ

**8.** మార్క్సిస్ట్ సోషలిజం ఆధారంగా 1945 లో రూపొందించిన ప్రణాళిక ఏది?

1) గాంధీ ప్రణాళిక
2) ప్రజల ప్రణాళిక
3) సర్వోదయ ప్రణాళిక
4) బొంబాయి ప్రణాళిక

**9.** 1944 లో శ్రీమన్నారాయణ అగర్వాల్ రూపొందించిన గాంధీ ప్రణాళికలో ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు ఏవి?

1) వ్యవసాయం
2) గ్రామీణ, కుటీర పరిశ్రమలు
3) పెద్ద పరిశ్రమలు
4) 1, 2

**10.** 1950 జనవరిలో సర్వోదయ ప్రణాళికను రూపొందించిన జయప్రకాశ్ నారాయణ్ సర్వోదయ అనే భావనను ఎవరి నుంచి తీసుకున్నారు?

1) ఆచార్య వినోబాభావే
2) మహాత్మా గాంధీ
3) శ్రీమన్నారాయణ అగర్వాల్
4) కస్తూరిభాయ్ లాలాభాయ్

www.eenadupratibha.net

**11.** ప్రణాళికా సంఘం ఎప్పుడు ఏర్పాటైంది?

1) 1950 మార్చి 15 2) 1950 జనవరి 15 3) 1950 ఫిబ్రవరి 16 4) 1950 ఏప్రిల్ 15

**12.** జాతీయాభివృద్ధి మండలి (NDC) ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1952 ఆగస్టు 6 2) 1952 ఆగస్టు 15 3) 1952 జనవరి 26 4) 1952 అక్టోబరు 2

**13.** భారతదేశ ప్రణాళికల పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు?

1) సుభాష్ చంద్రబోస్ 2) మహాత్మా గాంధీ
3) ఎం. విశ్వేశ్వరయ్య 4) జవహర్‌లాల్ నెహ్రూ

**14.** కిందివారిలో ప్రణాళికల ప్రధాన, దీర్ఘకాలిక లక్ష్యాలేవి?

1) ఆర్థిక వృద్ధి 2) స్వావలంబన
3) ప్రాంతీయ అసమానతల తగ్గింపు 4) పైవన్నీ

**15.** ప్రణాళికా సంఘం అనేది......

1) రాజ్యాంగేతర సంస్థ 2) శాసనేతర సంస్థ 3) సలహా సంస్థ 4) పైవన్నీ

**16.** భారతదేశ ప్రణాళికలు ఏ విధమైనవి?

1) సూచనాత్మకమైనవి 2) ప్రజాస్వామ్యయుక్తమైనవి
3) వికేంద్రీకరణ లక్షణం ఉన్నవి 4) పైవన్నీ

**17.** 'Planning and the Poor' గ్రంథాన్ని రచించిన భారత మాజీ ప్రణాళికా సంఘం సభ్యుడు ఎవరు?

1) బి.ఎస్. మిన్హాస్ 2) వి.కె.ఆర్.వి. రావు
3) ఎం. విశ్వేశ్వరయ్య 4) పి.ఎస్. లోక్‌నాథ్

**18.** భారత ప్రణాళికా రూపకర్తల ప్రధాన వ్యూహాలు ఏవి?

1) ప్రజాస్వామ్యయుత సామ్యవాదం 2) మిశ్రమ ఆర్థిక విధానం
3) నెహ్రూ Vs గాంధీ ఆర్థిక అభివృద్ధి నమూనాలు 4) పైవన్నీ

**19.** PURA (నవ్య - గాంధీ అభివృద్ధి నమూనా) నమూనాను ప్రణాళికలో భాగంగా చేయాలని ఎవరు సూచించారు?

1) డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం 2) ప్రణబ్ ముఖర్జీ
3) డి.ఆర్. గాడ్గిల్ 4) వి.టి. కృష్ణమాచారి

**20.** ప్రణాళికల అమల్లో భాగంగా LPG అభివృద్ధి నమూనాను ప్రథమంగా పరిచయం చేసింది ఎవరు?

1) నెహ్రూ - మహలనోబిస్ 2) రావు - మన్మోహన్ సింగ్
3) మన్మోహన్ సింగ్ - ప్రణబ్ ముఖర్జీ 4) గాడ్గిల్ - ప్రణబ్ ముఖర్జీ

**21.** మొదటి పంచవర్ష ప్రణాళిక (1951–56) సంఘం ఉపాధ్యక్షుడెవరు?

1) అశోక్‌మెహతా 2) సి.ఎం. త్రివేది
3) డి.ఆర్. గాడ్గిల్ 4) గుల్జారీలాల్ నందా

**22.** మొదటి పంచవర్ష ప్రణాళికను ఎవరి వ్యూహం ఆధారంగా రూపొందించారు?

1) హారడ్ - డోమర్ 2) నెహ్రూ - మహలనోబిస్
3) గాడ్గిల్ - ప్రణబ్ ముఖర్జీ 4) దండేకర్ - రథ్

**23.** మొదటి పంచవర్ష ప్రణాళికలో మొత్తం ప్రభుత్వరంగ కేటాయింపుల మొత్తం ఎంత?

1) రూ. 1,960 కోట్లు 2) రూ. 1,950 కోట్లు 3) రూ. 1,970 కోట్లు 4) రూ. 1,980 కోట్లు

**24.** ప్రథమ పంచవర్ష ప్రణాళికలో సాధించిన వృద్ధిరేటు ఎంత శాతం?

1) 3.4% 2) 3.5% 3) 3.6% 4) 3.7%

**25.** కృష్ణమాచారి కమిటీ సూచనపై కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1951 2) 1952 3) 1953 4) 1954

**26.** వ్యవసాయరంగానికి ప్రాధాన్యమిచ్చిన ప్రణాళిక ఏది?

1) 1 వ ప్రణాళిక 2) 2 వ ప్రణాళిక 3) 3 వ ప్రణాళిక 4) 4 వ ప్రణాళిక

**27.** రెండో పంచవర్ష ప్రణాళిక రూపకర్త ఎవరు?

1) ఎం. విశ్వేశ్వరయ్య 2) పి.సి మహలనోబిస్ 3) వి.కె.ఆర్.వి. రావు 4) పి.ఎన్. హక్సర్

**28.** రెండో పంచవర్ష ప్రణాళిక ఉపాధ్యక్షుడెవరు?

1) గుల్జారీలాల్ నందా 2) అశోక్‌మెహతా 3) వి.టి. కృష్ణమాచారి 4) సి.ఎం. త్రివేది

**29.** రెండో పంచవర్ష ప్రణాళికలో సాధించిన వృద్ధిరేటు ఎంత?

1) 4.1% 2) 4.2% 3) 4.3% 4) 4.4%

**30.** రోస్టో ఆర్థికవృద్ధి దశల్లో ప్లవన దశ (take-off) ను భారతదేశం ఏ ప్రణాళికలో చేరుకుంది?

1) 1 వ ప్రణాళిక 2) 2 వ ప్రణాళిక 3) 3 వ ప్రణాళిక 4) 4 వ ప్రణాళిక

**31.** రెండో పంచవర్ష ప్రణాళికలో భాగంగా స్థాపితమైన ఇనుము, ఉక్కు కర్మాగారం ఏది?

1) భిలాయ్ 2) దుర్గాపూర్ 3) రూర్కెలా 4) పైవన్నీ

**32.** Big Push సిద్ధాంతంతోపాటు భారీ పరిశ్రమలు, అసంతులిత వృద్ధి వ్యూహాలకు ప్రాధాన్యం ఇచ్చిన ప్రణాళిక ఏది?

1) 1 వ ప్రణాళిక 2) 2 వ ప్రణాళిక 3) 3 వ ప్రణాళిక 4) 4 వ ప్రణాళిక

**33.** పీతాంబర్ పంత్ సిద్ధాంతాలపై ఆధారపడి మూడో పంచవర్ష ప్రణాళిక నమూనాను ఎవరు రూపొందించారు?

1) వి.టి. కృష్ణమాచారి 2) పి.ఎన్. హక్సర్

3) డి.ఆర్. గాడ్గిల్ 4) అశోక్ మెహతా

**34.** హరిత విప్లవానికి ఏ పంచవర్ష ప్రణాళిక నాంది పలికింది?

1) 1 వ ప్రణాళిక 2) 2 వ ప్రణాళిక 3) 3 వ ప్రణాళిక 4) 4 వ ప్రణాళిక

**35.** 1966-69 మధ్య ప్రకటించిన ప్రణాళికా విరామ కాలంలో వచ్చిన మూడు వార్షిక ప్రణాళికల్లో ఎప్పుడు హరిత విప్లవం ప్రారంభమైంది?

1) 1966-67 2) 1967-68 3) 1968-69 4) పైవేవీ కావు

**36.** నారీమన్ కమిటీ సూచనల మేరకు లీడ్ బ్యాంక్ (Lead Bank) పథకం ఎప్పుడు ప్రారంభమైంది?

1) 1966 2) 1967 3) 1968 4) 1969

**37.** అశోక్‌రుద్ర, Alon S Mauney నమూనాలతో 4 వ ప్రణాళికను ఎవరు రూపొందించారు?

1) అశోక్ మెహతా 2) సి.ఎం. త్రివేది 3) డి.వై. గాడ్గిల్ 4) పి.ఎన్. హక్సర్

**38.** 4 వ పంచవర్ష ప్రణాళిక (1969-74) ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) సుస్థిర ఆర్థిక వృద్ధి 2) స్వావలంబన 3) 1, 2 4) వ్యవసాయాభివృద్ధి

**39.** 4 వ పంచవర్ష ప్రణాళికలో సాధించిన వృద్ధిరేటు ఎంత శాతం?

1) 3.1% 2) 3.2% 3) 3.3% 4) 3.4%

**40.** హజారీ కమిటీ సిఫారసుల ఆధారంగా 14 వాణిజ్య బ్యాంకులను ఎప్పుడు జాతీయం చేశారు?

1) 1969 2) 1970 3) 1971 4) 1972

**41.** 5 వ పంచవర్ష ప్రణాళికలో సాధించిన వృద్ధిరేటు ఎంత శాతం?

1) 4.7% 2) 4.8% 3) 4.9% 4) 5%

**42.** పేదరిక నిర్మూలన, స్వావలంబనలకు ప్రాధాన్యం ఇచ్చిన ప్రణాళిక ఏది?

1) 3 వ ప్రణాళిక 2) 4 వ ప్రణాళిక 3) 5 వ ప్రణాళిక 4) 6 వ ప్రణాళిక

**43.** 20 సూత్రాల పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1973 2) 1974 3) 1975 4) 1976

**44.** 5 వ ప్రణాళికను సి. సుబ్రహ్మణ్యం రూపొందించినప్పటికీ, తుది ముసాయిదాను ఎవరు తయారు చేశారు?

1) డి.పి. ధర్ 2) డి.ఆర్. గాడ్గిల్ 3) లక్డావాలా 4) అశోక్ మెహతా

**45.** ఆరో పంచవర్ష ప్రణాళిక (1978-83) లో భాగంగా 1978-80 మధ్య అమలు చేసిన 'నిరంతర ప్రణాళిక' భారతీయ విధాన రూపకర్త ఎవరు? (1978 లో 5 వ పంచవర్ష ప్రణాళికను రద్దు చేశారు).

1) డి.టి. లక్డావాలా 2) డి.పి. ధర్ 3) పి.ఎన్. హక్సర్ 4) ఎస్.బి. చవాన్

**46.** 1980-85 మధ్య అమలు చేసిన ఆరో పంచవర్ష ప్రణాళికలో వాస్తవంగా సాధించిన వృద్ధిరేటు ఎంత?

1) 5.4% 2) 5.5% 3) 5.6% 4) 5.7%

**47.** శివరామన్ కమిటీ సిఫారసుల మేరకు నాబార్డ్ (NABARD) ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1982 జులై 11 2) 1982 జులై 12 3) 1983 జులై 13 4) 1983 జులై 14

**48.** 7 వ పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు ......

1) వృద్ధి, ఆధునికీకరణ 2) ఉద్యోగిత కల్పన, స్వావలంబన

3) సామాజిక న్యాయం 4) పైవన్నీ

**49.** పేదరికంపై ప్రత్యక్షంగా దాడి చేసిన పంచవర్ష ప్రణాళిక ఏది?

1) 5 వ ప్రణాళిక 2) 6 వ ప్రణాళిక 3) 7 వ ప్రణాళిక 4) 8 వ ప్రణాళిక

## జవాబులు

**1-3; 2-2; 3-2; 4-2; 5-4; 6-2; 7-4; 8-2; 9-4; 10-1; 11-1; 12-1; 13-4; 14-4; 15-4; 16-4; 17-1; 18-4; 19-1; 20-2; 21-4; 22-1; 23-1; 24-3; 25-2; 26-1; 27-2; 28-3; 29-1; 30-3; 31-4; 32-2; 33-4; 34-3; 35-1; 36-4; 37-3; 38-3; 39-3; 40-1; 41-2; 42-3; 43-3; 44-1; 45-1; 46-4; 47-2; 48-4; 49-2.**

**రచయిత: దాడి నారాయణరావు**

www.eenadupratibha.net